## ముందస్తు గుర్తింపుతోనే క్యాన్సర్‌కు చెక్



05


వాస్తవాలు పలుకు DD9 వార్త

TGTEL/26/A2635

తెలుగు దినపత్రిక









హైదరాబాద్ | సంపుటి: 02 | సంచిక: 69 | 22-07-2026 బుధవారం | పేజీలు: 08 | వెల: 3/-


## ఇది కాలం తెచ్చిన కరవు కాదు..
# కాంగ్రెస్ తెచ్చిన కరవు

**లక్సెట్టిపేట రైతు సదస్సులో కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు**
**యూరియా కొరత, కరెంటు కోతలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపణ**
**పిడుగుపాటుతో మృతిచెందిన రైతు కుటుంబాలకు బీఆర్ఎస్ తరపున ఆర్థిక సాయం**
**'ఇది ప్రకృతి కరవు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరవు' అంటూ కేటీఆర్ వ్యాఖ్యలు**
**కాళేశ్వరం ప్రాజెక్టుపై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శ**
**కేసీఆర్ పాలనలో రైతులకు మెరుగైన మద్దతు లభించిందని కేటీఆర్ వ్యాఖ్య**
**'రైతులకు బీఆర్ఎస్ ఎప్పుడూ అండగా ఉంటుంది' అని హామీ**
**రేవంత్ ప్రభుత్వంలో రైతుల పరిస్థితి దిగజారిందని కేటీఆర్ ఆరోపణ**
**వ్యవసాయ రంగంపై కాంగ్రెస్ వైఖరిని తప్పుబట్టిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్**
**రైతు సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసిన కేటీఆర్**



**హైదరాబాద్, (డిడి9 వార్త):**
రేవంత్‌రెడ్డి పాలనలో రైతులు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (KTR) విమర్శించారు. రైతులు చనిపోయినా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదన్నారు. మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేటలో నిర్వహించిన బీఆర్ఎస్ రైతు సదస్సులో ఆయన పాల్గొన్నారు. పిడుగుపాటుతో మరణించిన రైతు కుటుంబాలను పరామర్శించి పార్టీ తరపున ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. "కాంగ్రెస్ పాలనలో యూరియా కష్టాలు, కరెంటు కోతలు, సాగునీటి అవస్థలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కేసీఆర్ పాలనలో నిరంతరాయంగా మిగతా 2లో..

# ఒట్ల మీద ఉన్న శ్రద్ధ..
# నీటి బొట్ల మీద పెట్టు..

**దేవాదుల ప్రాజెక్టుపై కాంగ్రెస్ వైఖరిని తప్పుబట్టిన హరీశ్‌రావు**
**'కాళేశ్వరం వద్ద రాజకీయం చేసి.. దేవాదులను ఎందుకు విస్మరించారు?' అంటూ ప్రశ్న**
**ఎల్‌నినో పేరుతో ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చొద్దని హెచ్చరిక**
**ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టే బాధ్యత ప్రభుత్వానిదేనని వ్యాఖ్య**
**'ఒట్ల కంటే నీటి బొట్లపై దృష్టి పెట్టాలి' అంటూ సీఎం రేవంత్‌కు సూచన**
**దేవాదుల విషయంలో కాంగ్రెస్‌దే చారిత్రక ద్రోహమని ఆరోపణ**
**తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో ప్రభుత్వంపై హరీశ్‌రావు విమర్శలు**
**నీటి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చరిత్ర క్షమించదని హెచ్చరిక**
**దేవాదుల ప్రాజెక్టు ఆలస్యానికి కాంగ్రెస్ ప్రభుత్వాలనే బాధ్యులుగా పేర్కొన్న హరీశ్‌రావు**
**ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలపై దృష్టి పెట్టాలని బీఆర్ఎస్ నేత డిమాండ్**





**హైదరాబాద్, (డిడి9 వార్త):**
కాళేశ్వరం దగ్గర చిల్లర రాజకీయం చేశావని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు మండిపడ్డారు. మరి దేవాదుల దగ్గర నీకు ఏం అడ్డమొచ్చిందని ప్రశ్నించారు. దేవాదుల విషయంలో నాటి నుంచి నేటి దాకా కాంగ్రెస్ పార్టీది ద్రోహమే అని మండిపడ్డారు. 2011లో మూడేళ్లు దేవాదులను మూలకు పడేసిందే కాంగ్రెస్ పార్టీ అని గుర్తుచేశారు. ఎల్‌నినో పేరు చెప్పి ఎగనామం పెడితే బీఆర్ఎస్ ఊరుకోదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి బొట్టును ఒడిసి పట్టాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డికి ఉందని అన్నారు. మాట్లాడితే తిట్లు, ఒట్లు తప్ప ఏమీ లేదని మండిపడ్డారు. మొన్న రాములోరి మీద కూడా ఒట్టు పెట్టిండు అని తెలిపారు. ఒట్ల మీద ఉన్న శ్రద్ధ.. నీటి బొట్ల మీద పెట్టాలని హితవుపలికారు. లేదంటే చరిత్రహీనుడిగా మిగిలిపోవడం ఖాయమని హెచ్చరించారు. నీళ్లు రాకున్నా.. కరెంటు లేకున్నా రేవంత్ రెడ్డిదే బాధ్యత అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. జూన్ 1 నుంచి నేటి వరకు సమ్మక్క బ్యారేజీ మిగతా 2లో..



## నీట్ లీక్ ఘోర పాపం
## మళ్లీ జరగొద్దు

**నీట్ పేపర్ లీక్‌పై ప్రధాని తొలి స్పందన**
**బాధ్యులకు కఠిన శిక్షలు తప్పవన్న మోదీ**
**లీకేజీల నివారణ జాతీయ బాధ్యతగా వ్యాఖ్య**
**యువతను తప్పుదారి పట్టించొద్దని ఎంపీలకు సూచన**
**పార్లమెంట్‌లో నిర్మాణాత్మక చర్చలకు సహకరించాలని పిలుపు**

**హైదరాబాద్, (డిడి9 వార్త):**
దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. పేపర్ లీక్ అనేది ఘోర పాపమని, ఇలాంటి ఘటనలు దేశ భవిష్యత్తును దెబ్బతీస్తాయని ఆయన అన్నారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకతకు ఎలాంటి భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. పేపర్ లీక్‌కు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి మిగతా 2లో..

## గురుకులాల తనిఖీలకు డెడ్‌లైన్

**మంత్రి పొన్నం ప్రభాకర్ కఠిన ఆదేశాలు**
**ఆర్‌సీవోలతో వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష**
**ఆగస్టు 30 గడువుగా తనిఖీల దిశగా అడుగులు**
**బీసీ గురుకులాల నిర్వహణపై పొన్నం సమీక్ష**
**వారంలో 3 రోజులు క్షేత్రస్థాయి పర్యటనలు**
**ప్రతి ఆర్‌సీవో కనీసం 6 పాఠశాలలను సందర్శించాలి**
**సొంత భవనాలు లేని పాఠశాలలకు భూసేకరణ**
**కలెక్టర్లతో సమావేశాలు, నియోజకవర్గాల్లోనే భవనాల ఏర్పాటు**

**హైదరాబాద్, (డిడి9 వార్త):**
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మహాత్మా జ్యోతిబా పూలే బిసి సంక్షేమ గురుకుల విద్యాసంస్థలను ఈ ఏడాది ఆగస్టు 30వ తేదీ నాటికి పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను స్పష్టంగా ఆదేశించారు. విద్యార్థులకు అత్యుత్తమ నాణ్యమైన విద్యతో పాటు పూర్తి సురక్షితమైన వాతావరణం, మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వం యొక్క ప్రథమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. బిసి గురుకులాల నిర్వహణ, విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు మరియు విద్యార్థుల సంక్షేమంపై రీజినల్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్లు (ఆర్సీవోలు), ఉన్నతాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమీక్షా సమావేశంలో మంత్రి ఈ మేరకు మాట్లాడారు.
గురుకుల విద్యాసంస్థల రోజువారీ పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు రాకుండా చూడాలని మంత్రి అధికారులకు సూచించారు. అందులో భాగంగా ప్రతి రీజినల్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ (ఆర్‌సీవో) వారానికి కనీసం మూడు రోజులు మిగతా 2లో..



### ట్రాఫిక్ పోలీసులకు కొత్త నిబంధన..
## డ్యూటీలో మొబైల్‌కు నో!

**తెలంగాణ ట్రాఫిక్ పోలీసులకు షాక్.. విధుల్లో వ్యక్తిగత ఫోన్లపై ఆంక్షలు?**
**డ్యూటీలో మొబైల్ వాడకంపై కఠిన నిర్ణయం దిశగా తెలంగాణ పోలీసులు**
**రోడ్లపై పూర్తి అప్రమత్తతే లక్ష్యం.. ట్రాఫిక్ పోలీసులకు కొత్త రూల్**
**డ్యూటీలో మొబైల్ తీసుకెళ్లొద్దు.. ట్రాఫిక్ సిబ్బందికి కొత్త ప్రతిపాదన**
**ట్రాఫిక్ పోలీసుల విధుల్లో కీలక మార్పులు.. మొబైల్ ఫోన్లపై నిషేధం పరిశీలనలో**
**రోడ్డు భద్రతకు పెద్దపీట.. ట్రాఫిక్ పోలీసుల మొబైల్ వినియోగంపై ఆంక్షలు**
**డ్యూటీలో మొబైల్ చూస్తే కుదరదు.. తెలంగాణలో కొత్త నిబంధనకు ప్రతిపాదన**
**ప్రమాదాల నివారణే లక్ష్యం.. ట్రాఫిక్ పోలీసులకు మొబైల్ బ్యాన్?**
**విధి నిర్వహణలో నిర్లక్ష్యానికి చెక్.. ట్రాఫిక్ పోలీసుల ఫోన్లపై కొత్త రూల్స్**

**హైదరాబాద్, (డిడి9 వార్త):**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ట్రాఫిక్ పోలీసుల విధి నిర్వహణలో కీలక మార్పులు తీసుకురావాలని ఉన్నతాధికారులు యోచిస్తున్నారు. రోడ్లపై విధుల్లో ఉండే ట్రాఫిక్ సిబ్బంది, అధికారులు ఇకపై మిగతా 3లో..



# 'ఎల్ నినో'పై సర్కార్ వ్యూహం

**సాగు, తాగునీరు, విద్యుత్ రంగాలపై సమీక్ష**
**వేటిపైనా ప్రభావం పడకుండా ముందస్తు చర్యలు**
**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి**
**వాతావరణ మార్పులపై ముందస్తు చర్యలు**
**రవీంద్రభారతిలో ప్లానింగ్ శాఖ అవగాహన సదస్సు**
**కార్యక్రమానికి హాజరైన మంత్రి అజారుద్దీన్**
**గ్రామీణ స్థాయి వరకు చైతన్య కార్యక్రమాలు**

**హైదరాబాద్, (డిడి9 వార్త):**
ప్రపంచవ్యాప్తంగా వాతావరణంలో చోటుచేసుకుంటున్న 'ఎల్ నినో' వంటి ప్రతికూల మార్పుల వల్ల తెలంగాణ రాష్ట్ర ప్రజలు, వివిధ రంగాలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం దూరదృష్టితో ముందస్తు వ్యూహాలు రూపొందిస్తోంది. ముఖ్యంగా వ్యవసాయం, తాగునీరు, విద్యుత్ రంగాలపై ఈ వాతావరణ ప్రభావం పడకుండా పక్కా ప్రణాళికలతో ముందుకెళ్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. సమస్య తీవ్రతను ముందే గ్రహించి ఎదుర్కొనేలా రాష్ట్ర యంత్రాంగాన్ని, సన్నద్ధం చేస్తున్నారు.
హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో రాష్ట్ర ప్లానింగ్ శాఖ ఆధ్వర్యంలో "పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతల పెరుగుదల నుంచి మిగతా 2లో..






## సోనమ్ వాంగ్‌చుక్‌కు
# హైకోర్టులో ఊరట

**మెదాంతా ఆస్పత్రికి తరలించేందుకు గ్రీన్ సిగ్నల్**
**భార్య గీతాంజలి అప్పీల్‌పై సంచలన తీర్పు**
**కేంద్రం అభ్యంతరం లేదనడంతో ఊరట**
**సఫ్దర్‌జంగ్ నుంచి మెదాంతాకు తరలింపున**
**ఎయిమ్స్ వైద్య బృందం, వ్యక్తిగత వైద్యుడితో చర్చలు**
**నిరంతర పర్యవేక్షణ అవసరమన్న నిపుణులు**

**దిల్లీ, (డిడి9 వార్త):**
వివిధ పోటీ పరీక్షల నిర్వహణలో జరుగుతున్న అవకతవకలకు వ్యతిరేకంగా నిరవధిక నిరాహార దీక్ష చేపట్టిన ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌కు దిల్లీ హైకోర్టులో బిగ్ రిలీఫ్ లభించింది. ప్రస్తుతం సఫ్దర్‌జంగ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను గురుగ్రామ్‌లోని మెదాంతా ప్రైవేట్ ఆస్పత్రికి తరలించేందుకు న్యాయస్థానం మిగతా 2లో..



## ఘనంగా బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవం



**పోటెత్తిన భక్తజనం..**
**భక్తుల సందడితో మార్మోగిన ఆలయం**
**సీఎం సతీమణి గీతతో పాటు ప్రజాప్రతినిధుల ప్రత్యేక పూజలు**
**తెల్లవారుజాము నుంచే దర్శనానికి భారీగా తరలివచ్చిన భక్తులు**
**జనసందోహంతో కిక్కిరిసిన ఆలయ పరిసరాలు**
**పోలీసుల కట్టుదిట్టమైన భద్రత.. విస్తృత ఏర్పాట్లు**

02